Namasthe Telangana 01-14/11/17.

## ఎస్సార్‌నగర్ మెట్రో స్టేషన్‌కు మెరుగులు



సర్వాంగ సుందరంగా తయారైన ఎస్ఆర్‌నగర్ మెట్రో రైల్వే స్టేషన్

వెంగళరావునగర్ : ఎస్ఆర్‌నగర్ మెట్రో రైల్వే స్టేషన్ సర్వాంగ సుందరంగా తయారవుతోంది. ప్రారంభోత్సవానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే ఈ స్టేషన్‌లో పనులు పూర్తి కావచ్చాయని ఇందులో భాగంగా డిజిటల్ స్ర్కీన్స్, ఎస్కలేటర్, కౌంటర్స్, ఫ్లాట్ ఫాంలతోపాటు మెట్రో పిల్లర్ల మధ్య, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ, అప్రోచ్ రోడ్లకు మెరుగులు, పరిసాల్లో అడ్డంకిగా ఉన్న స్తంభాల తొలగింపు, కూడలి విస్తరణ తదితర పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ నెల 28న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మియాపూర్-నాగోల్ లైన్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో ఎస్సార్‌నగర్ స్టేషన్ అందుకు ముస్తాబవుతోంది.

## మెట్రో లింకు రోడ్డుకు మరమ్మతులు

ఎర్రగడ్డ, నమస్తే తెలంగాణ : మెట్రోరైలు సేవలు ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కారిడార్ల పొడవునా చకచకా ఏర్పాట్లు జరుగుతున్న విషయం తెలిసిందే ఎర్రగడ్డ మెట్రో స్టేషన్‌కు సంబంధించి ప్రధాన లింకు రోడ్డు అయిన బోరబండ, ఎర్రగడ్డ మార్గంలో తరచూ కోతకు గురయ్యే చోట్ల పేవర్‌బ్లాకు రోడ్డును నిర్మించే పనులు పూర్తి దశకు వచ్చాయి. ఈ లింకురోడ్డు మధ్యలో పలుచోట్ల ఏర్పడిన గోతులను సిమెంటు, కాంక్రీటులతో పకడ్బందీ మరమ్మతులు చేపట్టారు.